**దక్షిణాఫ్రికా రిపబ్లిక్ పర్యటనకు వెళ్లే ముందు ప్రధాన మంత్రి చేసిన ప్రకటన**

నవంబర్ 21, 2025

గౌరవనీయులైన శ్రీ. సిరిల్ రమఫోసా ఆహ్వానం మేరకు దక్షిణ ఆఫ్రికా అధ్యక్షతన జోహన్నెస్‌బర్గ్‌లో నిర్వహించబడుతున్న 20వ G20 నాయకుల శిఖరాగ్ర సదస్సుకు హాజరు కావడానికి నేను 21-23 నవంబర్, 2025 మధ్య దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌లో పర్యటిస్తాను.

ఇది ఆఫ్రికాలో జరుగుతున్న మొదటి G20 శిఖరాగ్ర సదస్సు గనుక ఒక ప్రత్యేక సదస్సుగా నిలుస్తుంది. 2023 లో భారతదేశం యొక్క G20 అధ్యక్షత సమయంలో, ఆఫ్రికన్ యూనియన్ G20 సభ్యదేశంగా చేరింది.

ఈ శిఖరాగ్ర సదస్సు కీలకమైన ప్రపంచ సమస్యలను చర్చించడానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఈ సంవత్సరం G20 యొక్క థీమ్  'ఐక్యత, సమానత్వం మరియు స్థిరత్వం', ఈ థీమ్ ద్వారా న్యూఢిల్లీ, భారతదేశం మరియు రియో డి జనీరో, బ్రెజిల్‌లో జరిగిన మునుపటి సమావేశాల ఫలితాలను దక్షిణాఫ్రికా కొనసాగిస్తుంది. 'వసుధైవ కుటుంబం' మరియు 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అనే మన దృక్పథానికి అనుగుణంగా సదస్సులో భారతదేశం యొక్క దృక్పథాన్ని నేను ప్రదర్శిస్తాను

నేను భాగస్వామ్య దేశాల నాయకులతో భేటీ అయ్యేందుకు, మరియు సదస్సు సందర్భంగా షెడ్యూల్ చేయబడిన 6వ IBSA శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడానికి ఎదురుచూస్తున్నాను.

ఈ పర్యటన సమయంలో, నేను దక్షిణ ఆఫ్రికాలోని భారతీయ ప్రవాసులతో భేటీ అయ్యేందుకు కూడా ఎదురుచూస్తున్నాను, ఇది భారతదేశం వెలుపల పెద్ద సంఖ్యలో ప్రవాసులను కలిగి ఉన్న కమ్యూనిటీలలో ఒకటి.

న్యూఢిల్లీ

నవంబర్ 21, 2025